RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 221

బుధవారం
జులై 30, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

3లో..




# పొల్యూషన్ ఫ్రీ సిటీకి..

- అవసరమైన సంస్కరణలు చేపట్టాలి
- పాతికేళ్ల అవసరాలకు అనుగుణంగా..
- కాలుష్యంతో 'హైదరాబాద్'లో ఇబ్బందులు రావొద్దు
- మెట్రో విస్తరణ తదితర అంశాలపై సమీక్షలో సీఎం రేవంత్

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ



డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

మిగతా 4వ పేజీలో..

## డ్రైనేజీ కూల్చివేతపై విచారణ



**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధురు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన సంజీవ్ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపీఓ రామకృష్ణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజీని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడంతో, యధా విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఎంపీఓ రామకృష్ణ, వెంట గోడూరు గ్రామ కార్యదర్శి మహమ్మద్ అర్షద్, కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు.



## రోడ్డు తవ్వారు.. నిర్మాణం మరిచారు

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వంతడుపుల బై పాస్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు.ఒకవైపు సీసీ నిర్మాణం దాదాపు పూర్తి చేశారు.మరోవైపు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రోడ్డును తవ్వి 20 రోజులు గడిచినా కూడా సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టటం లేదు.ఆ సదరు కాంట్రాక్టర్ మాత్రం అక్కడ ఉన్న వైన్స్ ముందు రోడ్డును తవ్వకుండా వైన్స్ యజమానులకు అనుకూలంగా ఉండటంలో మతలబు ఏంటో అని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.ఆ ఏరియాలో ఉన్న వ్యాపారస్తులకు,ప్రజలకు, వాహనదారులకు చాలా ఇబ్బంది అవుతుంది ఎంత చెప్పినా కూడా వినకుండా ఇదిగో చేస్తాం,అదిగో చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారు.రోడ్డును తవ్విన గుంతల్లో డ్రైనేజి నీళ్లు నిలిచి దుర్వాసన వచ్చి,దోమలు వృద్ధి చెందుతున్నా కూడా సదరు కాంట్రాక్టర్ కాని,అధికారులు కాని స్పందించటం లేదు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు,వ్యాపారస్తులు కోరుతున్నారు.



## నిల్వ సరిగా ఉండాలి

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

జిల్లాలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపుల నిర్వాహకులు తమ ఈ పాస్ యంత్రాలలోని నిల్వ దుకాణాల్లో ఎరువులు, ఇతర సరుకు నిల్వ సరిగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాం, గొల్లపల్లిలో శ్రీ సాయినాథ్, బొప్పాపూర్ రోడ్ లోని శ్రీ మహేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాల్లో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాల్లోని రికార్డులను సరుకు నిలువను లైసెన్సులను వారు అమ్మే పురుగు మందులను పరిశీలించారు. ఇకముందు స్టాక్ లో తేడా ఉండవద్దు.ఈ సందర్భంగా ఆయా ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, లైసెన్సులను పరిశీలించారు. ఈపాస్ యంత్రంలోని స్టాకు.. గోదాంలో ఉన్నటువంటి స్టాకు యూరియా బస్తాలను స్వయంగా లెక్కించి, సరి చూసారు. స్టాకు లో స్వల్ప తేడాను గమనించి ఇకముందు ఈ విధంగా స్టాక్ లో తేడా లేకుండా సరియైన విధంగా నిర్వహించాలని షాపు యజమానులను ఆదేశించారు. పురుగు మందులను శాంపుల్ టెస్ట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యం లో రైతులకు ఎరువులు, ఇతర సామాగ్రి విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఎరువుల, విత్తనాలు విక్రయాలు నిబంధనల ప్రకారం నాణ్యమైనవి విక్రయించాలని చేయాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫజల్ బేగం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

జిల్లాలో ఆరు నెలల వ్యవధిలో 37 కేసులలో 95 మంది అరెస్ట్,3.500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం.జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా కఠినతరం చేసి గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు, ప్రసంశ పత్రాలు అందించి అభినందించిన జిల్లా ఎస్పీ. అనంతరం మాట్లాడుతూ.జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యంకావాలని,గంజాయి కొన్న,సేవించిన,రవాణా చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ అక్రమ గంజాయి రవాణాపై,గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. గడిచిన ఆరు నెలల్లో జిల్లాలో 37 కేసులలో 95 మందిని అరెస్ట్ చేసి3.500గ్రాములగంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 20 మందికి జరిమానా

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**



ఎల్లారెడ్డిపేట మండలంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 20మంది పై పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా సిరిసిల్ల సెకండ్ క్లాస్ కోర్ట్ న్యాయమూర్తి జయశ్రీ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే. రాహుల్ రెడ్డి తెలిపారు. పోలీసులు వాహన తనిఖీలు చేసిన సమయంలో 16 మంది ద్విచక్ర వాహనదారులు, 1 ఆటో దారుడు,

మిగతా 4వ పేజీలో..

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

- మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు

3లో..



# సేవ్ టైగర్స్–సేవ్ నేచర్

## – కాకతీయ జూ పార్కులో ఘనంగా పులుల దినోత్సవం

**వేద న్యూస్, హనుమకొండ:**

కాకతీయ జులాజికల్ పార్క్ హన్మకొండ నందు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని బి.మయూరి, ఫారెస్ట్ రేంజ్ అధికారి అధ్యక్షతన, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఎన్.జీ.ఓ. సహకారంతో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనూజ్ అగర్వాల్ ఐ.ఎఫ్.ఎస్, ఇంఛార్జి జిల్లా అటవీశాఖ అధికారి, హనుమకొండ, జనగాం పాల్గొని, పులులు సంఖ్య అంతరించిపోతుందని వాటినీ సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీలలో గెలుపొందిన, పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారరు. కార్యక్రమంలో కె. కృష్ణమాచారి, ఎఫ్.డి.ఓ, ఫ్లయింగ్ స్క్వాడ్, భద్రాద్రి సర్కిల్ , డాక్టర్ ఆచార్య రవికుమార్ కేర్ అండ్ క్యూర్ ఫౌండర్, నార్కోటిక్స్ , పి వెంకటేశ్వరరావు, ఆల్ ఇండియా ఎల్పిజి గ్యాస్ ఫెడరేషన్ అధ్యక్షులు



హనుమకొండ , ఇందారపు నాగేశ్వరరావు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంస్థాగత అధ్యక్షులు, పిట్టల రవిబాబు గారు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, జాయింట్ సెక్రటరీ, ఔల్స్ సభ్యులు సునీల్ మారపాక పాల్గొని అడవుల క్షేత్ర రక్షణ, అందులో ముఖ్యంగా పులుల ప్రాధాన్యత పై మాట్లాడారు. ఈ "సేవ్ టైగర్స్ – సేవ్ నేచర్" ప్రోగ్రాం లో పెద్దపులుల ఛాయాచిత్ర ప్రదర్శన గాలరి విద్యార్థులను ఎంతో ఆకర్శించింది. ఈ సందర్భంగా జూ పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై గుంతలు పూడ్చివేత

**వేద న్యూస్, చొప్పదండి రామడుగు :**

రామడుగు మండలంలోని గుండి గ్రామం నుండి గోపాల్రావుపేట గ్రామానికి వెళ్ళే మార్గమధ్య లో ఉన్న బ్రిడ్జి దగ్గర వరుసగా కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రహించి గోపాల్ రావుపేట తాజా మాజి సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి సహకారంతో జడ్పీహెచ్ఎస్ గుండి పాఠశాల పూర్వ విద్యార్థులు గుండి తాజా మాజి ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.3600 ఖర్చుతో బ్లేడ్బండితో గుంతలను తాత్కాలికంగా పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా గుండి పూర్వ విద్యార్థులు సత్యప్రసన్న, వెంకటరాం రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక

# తనిఖీ

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య సమన్వయ అధికారి డాక్టర్.పి.పెంచలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో డాక్టర్ పెంచలయ్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో లభిస్తున్న ఓ.పి, ఐ.పి, ల్యాబ్ మరియు ఫార్మసీ సేవలను పరిశీలించి వైద్య సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఉన్న రోగులను పరామర్శించి వారికి లభిస్తున్న వైద్య సేవల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమ త్తంగా ఉంటూ దవాఖాన కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని సూచించారు. వీరితో పాటు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.కే.రఘు, డాక్టర్.టి.ప్రదీప్ కుమార్, డాక్టర్ సి ఎచ్. ఓంకార్, నర్సింగ్ సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు జె.వినయ్ కుమార్, బి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని భవనాలు కూల్చివేయాలి

**వేద న్యూస్,తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో షాలిని విద్యా సంస్థ(జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల) యాజమాన్యం గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ప్రభుత్వ అసైన్డ్ భూమిలో నిర్మించిన భవనాలను తక్షణమే కూల్చివేయాలని, గ్రామ పంచాయతీకి కట్టే పన్నులు తక్కువ కొలతలు చూపించి తక్కువ పన్నులు కట్టుతున్నారని గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి కి పిర్యాదు చేయడం జరిగింది.

అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుండి అనుమతులు లేకుండా ప్రభుత్వ అసైన్డ్ భూమిలో నిర్మించిన భవనాలను తక్షణమే కూల్చివేయాలనీ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి,గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయాన్ని ఎగ్గొట్టి విచ్చలవిడిగా అనుమతులు లేకుండా




భవనాలను నిర్మించారనీ ఆరోపించారు. గ్రామ పంచాయతీకి రావాల్సిన పన్నులను కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ ఎద్దవ చేశారు. సర్వే నెంబర్: 574 విస్తీర్ణం 13-18 ఎకరములు మరియు సర్వే నెం: 576 విస్తీర్ణం 1-39 ఎకరములు మొత్తం 15-17 ఎకరములు అక్రమ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ (పివోటి )-1977 చట్టానికి విరుద్ధంగా షాలిని విద్యా సంస్థ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ అన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూమిలో రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా పెద్ద పెద్ద భవనాలను షాలిని విద్యాసంస్థ, జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్మించిన భవనాలపై సమగ్ర విచారణ చేయాలని పేర్కొన్నారు. విద్య సంస్థ ఎన్ని భవనాలకు అనుమతులు ఉన్నాయి ఎన్నింటికీ లేవో సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేని భావనలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్,బద్రి నేత పాల్గొన్నారు.

## ఆరె కులస్తులకు ఓబీసీ

# సాధనకు ఢిల్లీకి నేతలు



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

ఆరె కులస్తులకు ఓబీసీ సర్టిఫికెట్ సాధనకు ఆరె కుల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లారు. బుధవారం కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరగనున్న ఓబీసీ సెమినార్‌కు వారు హాజరుకానున్నారు. కేంద్ర మంత్రులకు వారు ఓబీసీ సర్టిఫికెట్ విషయమై వినతిపత్రం ఇవ్వనున్నారు. ఆరె కులస్తులు ఓబీసీ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన తమకు ఓబీసీ ఇవ్వాలని కోరనున్నారు. కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, హింగె భాస్కర్, కుడితాడి చిరంజీవి,కుడితాడి రాజు, కుడ్ల మనోహర్, అంబీరు శ్రీనివాస్, ఇరువాల సతీశ్, హింగె సోమాజీ, అంబీరు చందర్‌రావు, చల్లా రవీందర్‌రెడ్డి, సుకినె గోపాలరావు, కుడితాడి సంతాజీ, తుమ్మనపల్లి రాజు బేంబిరి మనోహర్‌రావు, బుసారి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# విలీనం చేయొద్దు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కొనసాగుతున్న బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ను హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయాలనుకునే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బ్యాంక్ స్ట్రీట్ ఉప తపాల కార్యాలయం ముందు పెన్షన్ దారులతో కలసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ పోస్ట్ ఆఫీస్ కింద 3వేల మంది పెన్షన్ దారులతో పాటు 3వేల మంది ఖాతాదారులు ఉన్నారని దీన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయడంతో వృద్ధులు, వికలాంగులు,పెన్షన్లు తీసుకునేందుకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇదే పోస్ట్ ఆఫీస్ ని గతంలో చర్చి కాంపౌండ్ ప్రాంతంలో నిర్వహించగా దూర భారం కావడంతో తాము అధికారులకు విన్నవించిన వెంటనే 25వ వార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇటీవల పోస్ట్ ఆఫీస్ విజిట్ కు వచ్చిన పిజిఎం ఇక్కడ పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు లేవని కేవలం పెన్షన్ల కోసమే కొనసాగుతుందని చెబుతూ దీన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయాలని రిపోర్టు ఇవ్వడం




సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ దారుల జీవితాలతో చెలగాటాలాడుతూ ఉప పోస్ట్ ఆఫీస్ లను ఎత్తివేయాలని చూడడం దారుణం అన్నారు. పేదలు,వృద్ధులు, వికలాంగులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు స్ట్రీట్ పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వృద్ధులు, వికలాంగులు,పెన్షన్ దారులతో కలిసి పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అర్వపల్లి లింగయ్య, బైరు వెంకన్న ముదిరాజ్, వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అల్మాస్పూర్ లో నిర్వహిస్తున్న ఎల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) లో ఆకస్మికంగా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాల సామాగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థునులకు ఆర్బిఎస్కే టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వైద్య పరీక్షల శిబిరాన్ని పరిశీలించారు. క్రమం తప్పకుండా విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్నామని, బాలికల ఎత్తు



బరువు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా తెలుసుకొని దాని ప్రకారం వారికి అవసరమైన మందులు వైద్య సహాయం అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ అకాడమీ తరగతుల పై ఆరా. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని 8, 9 ,10 తరగతుల విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పలువురు విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. ఈ విద్యాలయంలో అన్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆన్లైన్ శిక్షణ తరగతులు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, ఆర్వో ప్లాంట్ పని తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారి ఆఫజలి బేగం, మండల విద్యాధికారి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

**వేద న్యూస్, మడికొండ :**



వరంగల్ మహా నగరంలో దక్షిణ కాశీగా ప్రసిద్దిగాంచిన మెట్టుగుట్టపై గల శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ మెట్టురామలింగేశ్వర స్వామి దేవస్థానములలో శ్రావణ మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నాగ పంచమి(గరుడ పంచమి) సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి వారికి ఫల పంచామృతాలచే అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, శ్రీ స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారులు శేషు భారతి, సత్యనారాయణ, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, భక్తులు, పాల్గొన్నారు.

## 18 ఏండ్ల తర్వాత నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

**వేద న్యూస్,** నల్లగొండ :



నాగార్జున సాగర్ నిండు కుండలా మారడంతో.. ఆ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి. ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ దృశ్యాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధిస్తూ, మరోవైపు ఫొటోలకు ఫోజులిస్తూ ఎంజాయ్ చేశారు. ఇవాళ ఉదయం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదట 14 గేట్లను తెరిచారు. సాయంత్రం నాటికి మొత్తం 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. గేట్లను ఎత్తిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**వేద న్యూస్, వేములవాడ :**




వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్. పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద రూ.9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహము హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు ,కళాశాలలు , రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామనిఅన్నారు. నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు.

ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసుకున్నమని అన్నారు.

వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు వేములవాడ రాజన్న ఆలయంలో జరగాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను వేములవాడ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, నాగ పంచమి రోజు పీఎం ఉష పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల రూపాయలతో అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బాలికల వద్ద గృహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 నెలల కాలంలో ఈ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థినులకుఅందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరిలో ఒకడిగా ఉంటాను

- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి
- చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి
- 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత



రాజన్న సిరిసిల్ల : 20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి. పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్ పేర్కొన్నారు. గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని మభ్యపెట్టారు. రిజర్వేషన్ల కోసం ఢిల్లీ పోయి ధర్నా చేస్తామంటున్నారు.. కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తామంటున్నారు. సీఎం చేతిలో ఉన్న పనులు చేయడం లేదు. రేవంత్ రెడ్డిని తిడితే.. బండి సంజయ్‌కి ఏం నొప్పి. తెలంగాణలో గులాబీ జెండా లేకుండా చేయాలి. గోదావరి నీళ్లు ఆంధ్రకు వదిలేయాలి.. అనేది బండి సంజయ్, రేవంత్ రెడ్డి గూడుపుటాని. కేసీఆర్ ఉంటే నీళ్లు, నిధులు ఎవరికి పోనియ్యడనే దురుద్దేశ్యంతో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. కులం,మతం ముసుగులో మళ్ళీ మోసపోవద్దు. మహిళలకు 2500లు అన్నాడు హామీ ఏమైంది, ఒక్కో మహిళకు రేవంత్ రెడ్డి 50వేలు బాకీ ఉన్నాడు. ఆసరా పెన్షన్లు 4వేలు ఏమైంది. మొదటి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను నిరుద్యోగ యువత అశోక్ నగర్‌లో కొట్టుడు ఒకటే తక్కువ. ఆనాడు చంద్రబాబు, వైఎస్, రోశయ్యల, కిరణ్ కుమార్ రెడ్డిలతో కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. సీఎం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఢిల్లీ పోయి రేవంత్ రెడ్డి పీకిందేమి లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఫాల్తూ మాటలు మాట్లాడుతున్నారు. సీఎం తిట్టుడు బంద్ చేస్తే నేను తిట్టుడు బంద్ చేస్తా. సీఎం దిక్కుమాలిన పనులు చేస్తున్నాడు. ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కడితే మళ్లీ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కార్యకర్తలు బేషజాలకు వెళ్లొద్దు అని కేటీఆర్ సూచించారు.



## అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

- మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు

**వేద న్యూస్, హైదరాబాద్:**

మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్. 5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట



- పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి

**వేద న్యూస్, హైదరాబాద్:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి.. తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే ఈ అంశంపై పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీస్‌పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

వేద న్యూస్

బుధవారం జులై 30, 2025



# పొల్యూషన్ ఫ్రీ సిటీకి..

బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని తెలిపారు.

ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని చెప్పారు.

మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపై సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని అభిప్రాయపడ్డారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 20 మందికి జరిమానా

ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి పోలీసులకు దొరికారనీ,వారి పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టు న్యాయమూర్తి జరిమానా విధించారనీ, వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై కె . రాహుల్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా నాగులు పంచమి

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలతో పాటు రేపాక . అరెపల్లె గ్రామాల్లో మంగళవారం ఉదయం నాగుల పంచమి ఘనంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు మాట్లాడుతూ నాగదేవతను పూజిస్తే కష్టాలు తొలగి, సర్పదోషాలు తొలుగుతాయని . పుట్టల వద్ద పూలు పెట్టి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. అలాగే గత 18సంవత్సరాల క్రితం మండలములోని ఆరేపల్లి గ్రామంలో సుమలత అనే యువతి కి నాగ దేవత పూనిందంటూ అక్కడ భారీగా కొన్ని నెలలు ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా ల నుంచి ఆరేపల్లి గ్రామానికి వచ్చి వారి బాధలు తెలిపి ఇక్కడ పూజలు చేసి ఈ గ్రామంలో ప్రత్యేకంగా నాగ దేవత ఆలయాన్నే నిర్మించారు. అనంతరం కొన్ని



రోజుల తర్వాత సుమలత అనే నాగ దేవత అప్పటి నుంచి ప్రతి నాగుల పంచమి రోజు ఇక్కడ కు వచ్చి ఆలయంలో ఉండడంతో భక్తులు ప్రత్యేక పూజలను చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

**వేద న్యూస్, రాజన్న సిరి సిల్ల :**

ప్రభుత్వ దవాఖానల్లో వచ్చే రోగులకు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో ఆయా వార్డులు, రికార్డులు, మందులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో గల సీ.సీ. కెమెరా ఊడిపోవడం గమనించి వాటిని సరి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయించాలని




సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. దవాఖానకు వచ్చే వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే ప్రభుత్వ వైద్య సేవలు పొందాలని సూచించారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జికి సన్మానం

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

సేవా భావంతోనే ఉన్నత పదవులు లభిస్తాయి అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి కె. నాగేశ్వర్ రావు అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఈసి మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా ఆయనకి మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి జ్యుడిషియల్ అధికారుల సంఘానికి జగిత్యాల జిల్లా నుండి అరుణ్ కుమార్ ప్రాధాన్యత వహించడం మన అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. మెట్ పల్లి న్యాయధికారీగా ఉన్న అరుణ్ కుమార్ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు.



బార్ అసోసియేషన్ సన్మానం తనపై మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, ఈసి మెంబర్లు కట్ట నర్సాగౌడ్, మన్నె గంగాధర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్ద%శీ%డి,ములరాంపూర్,బర్తిపూర్, వేములకుర్తి, యమపూర్,తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీంపట్నం గ్రామాలకు వెళ్లి రూ.4,204,872 (నలభై రెండు లక్షల నాలుగు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు) విలువగల 42 కళ్యాణ లక్ష్మీ చెక్కులను గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

## అభయ నాగేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా నాగుల పంచమి

**వేద న్యూస్, నల్లబెల్లి :**

రాయి రప్ప చెట్టు చేమ వాగు వంక నీరు నిప్పు ఇలా చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు అన్నింట దైవాన్ని దర్శించే దివ్య సంస్కృతి మనది. సనాతన ధర్మంలో పాము కూడా పరమాత్మ స్వరూపమే.. వెయ్యి పడగల ఆదిశేషుడు విష్ణుమూర్తి పానుపు, పరమశివుడి కంఠాభరణం, గణనాథుడు నాగ యజ్ఞోపవీత్రుడు ఇంతటి విశిష్టత కలిగిన నాగుపాముకు సంబంధించిన నాగ పంచమిని నేడు మండల కేంద్రమైన నల్లబెల్లి అభయ నాగేంద్ర స్వామి ఆలయంలో విశేష పూజలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. పుట్ట ముందు, ఉసిరి చెట్టు కింద నాగ దేవుళ్ళ విగ్రహాలకు పాలతో అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలతో పాటు భక్తులు మొక్కులు సమర్పించారు. ఇంట బయట చేను చెలక ఎక్కడైనా ఎవరికి ఏ హాని తలపెట్టకుండా అందరిని చల్లగా చూడు తండ్రి అని భక్తులు వేడుకున్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సును నిర్వహించారు. మల్కాపూర్ గ్రామంలో



ఇప్పటివరకు 41 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేశారు. ఇంకా 50 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులకు అవగాహన కల్పిస్తూ పంటను వేయడం వల్ల అధిక లాభాలు సాధించవచ్చు అని మండల ఉద్యాన శాఖ అధికారి లోకేష్,రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో రైతు సోదరులు, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆయిల్ ఫామ్ రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల పంచమి వేడుకలు



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఉన్న నాగేంద్ర స్వామి గుడిలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినారు. శ్రావణమాసం పురస్కరించుకొని దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి నాగదేవతల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు పుట్టలో పాలు పోసి వెండి నాగమయ ప్రతిమను వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో నాగదేవతలను తమ కోరికలు నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాసాని రమేష్ ,ధనలక్ష్మి, మహిళల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073